విశాలాంధ్ర

తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
బుధవారం 14 మే 2025 8 పేజీలు

పాలెగాళ్లకు వ్యతిరేకంగా సాగే పోరాటమే..

తిరుపతి గంగ జాతర

- నాటి గంగమ్మ పోరాట స్ఫూర్తితో నేటి పాలకవర్గాలపై ప్రజలు తిరుగుబాటుచేయాలి
- సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

తరతరాలుగా పేదల అణిచివేతలలో భాగంగా పాలెగాళ్లకు వ్యతిరేకంగా సాగే పోరాటమే తిరుపతి గంగ జాతర అని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అభివర్ణించారు. ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం ఆయన తిరుపతికి విచ్చేశారు. తిరుపతిలో జరుగుతున్న, ప్రజలకు ఇష్టమైన గంగ జాతరను తిరుపతి చిన గంగమ్మ గుడిని సందర్శించారు.

- వార్త మెయిన్ పేజీలో

గిరిజనుల కష్టాలు తీరేనా

- కాలనీలో నీటికి కట.. కట
- అంతంత మాత్రంగానే మౌలిక సదుపాయాలు
- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల పరిధిలోని కొత్తపల్లి కలుజుమిట్ట గిరిజన కాలనీలలో సుమారు 500మంది పైగా జనాభా ఉన్నారు. ఈ కాలనీలో 100కుటుంబాలకు పైగా ఇక్కడ నివహిస్తున్నారు. మరో కొందరు ఈ గ్రామంలో సరైనా వసతులు లేకపోవడంతో చుట్టు పక్కల గ్రామాలకు వలస బాట పట్టారు. ఈ గిరిజన కాలనీల్లో ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి గృహాలు మంజూరు చేయలేదు. పేరుకే ఊరు కాని ఈ ఊరులో కనీసం ఎలాంటి వసతులు ఉండవు. అంతా గిరిజనలే కావడంతో పట్టించుకునే వారే కరువైయ్యారు. 40 ఏళ్లుగా మా గిరిజనలు కష్టాలు పడుతుంటే అధికారులు గాని పాలకులు గాని మా గ్రామం వైపు కన్నెత్తి చూడడం లేదని పలువురు గిరిజనులు వాపోతున్నారు. 1999 సంవత్సరంలో

2లో

రాతియుగం నాటి నుంచి కంప్యూటర్ యుగం వైపు ప్రపంచం పరుగులు పెడుతున్న ఇంకా గిరిజన కాలనీల్లోని ప్రజల కష్టాలు తీరడం లేదు. ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నచందంగా తయారైంది. మౌలిక సదుపాయాలు పట్టించుకొనే వారు లేక.. గ్రామాల్లో కనీస తాగునీటి సౌకర్యాలు కరువై గిరిజనులు ఇబ్బంది పడుతున్నారు. పాలకులు, అధికారులు కనీస అవసరాలను తీర్చేందుకు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని గిరిజన కాలనీ వాసులు చెబుతున్నారు. ఇటీవల రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వచ్చి వెళ్లినా అక్కడి పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేకపోయిందని అంటున్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు పట్టించుకొని గ్రామాల్లో కనీస అవసరాలను తీర్చాలని మొరపెట్టుకుంటున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..

డాక్టర్లు అందుబాటులో ఉండాలి

- జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు

విశాలాంధ్ర - చిత్తూరు: ప్రజలకు సకాలం లో వైద్య సేవలు అందించేందుకు పి హెచ్ సి లలో డాక్టర్స్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలనిజెడ్పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీని వాసులు తెలిపారు. మంగళ వారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పి ఛైర్మన్ అధ్యక్షతన జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగాయి.

2లో

చిత్తూరులో ఘనంగా ..

గంగ జాతర వేడుకలు

8లో

వైభవంగా ముగిసిన..

శ్రీ పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన వార్షిక వసంతోత్సవాలు మంగళవారం వైభవంగా ముగిశాయి. చివరి రోజు కార్యక్రమాల్లో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఉత్సవర్లను ఊరేగింపుగా శుక్రవారపు తోటకు వేంచేపు చేశారు. మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో భాగంగా పసుపు, కుంకుమ, పాలు, పెరుగు, తేనె, చందనం, పలురకాల పండ్లరసాలతో అభిషేకం చేశారు. సాయంత్రం 6 గం. నుండి 6.30 గం.ల వరకు వేద పారాయణం, 6.30 నుండి 7.30 వరకు

2లో

గిరిజనుల కష్టాలు తీరేనా

(మొదటి పేజీ తరువాయి) ఇతర దేశాలకు చెందిన గ్రామ పున: నిర్మాణ సంస్థ వారు ఈ గిరిజనలను కోసం ప్రత్యేకంగా గృహలను ఏర్పాటు చేశారు. సుమారు 44 జాయింట్ గృహలను ఉచితంగా నిర్మించి ఈ గిరిజనలకు అందజేశారు. అప్పటి నుండి ఈ గిరిజన కాలనీలో ఈ సంస్థ వారు నిర్మించిన ఇళ్లలలోనే ఉంటున్నారు. గత 10 సంవత్సరాలు పైగానే ఈ గృహలు పెచ్చిల పెచ్చిలగా ఊడి పడిపోతున్నాయి. మరోక వైపు వర్ష కాలంలో ఈ గృహలలో వర్షానికి వర్షపు నీరు ఊరుస్తున్నాయి .దీంతో గిరిజనలకు ఈ వర్షంలోనే తడుస్తూనే బ్రతుకుతున్నారు. అయితే ఈ గ్రామంలో ఇళ్ల కోసం మూడు తరాలుగా ప్రభుత్వాలకు,అధికారులకు వారి గోడు వినిపిస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు.

మౌలిక వసతులకు దూరంగా....

మంచి నీరు తాగాలి అంటే గ్రామం నుండి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న అటవి ప్రాంతంలోని నేల బావిలో నుంచి తాగు నీరు తెచ్చుకోవాలని గిరిజన కాలనీ వాసులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు విఆర్వో సంస్థ వారు ఏర్పాటు చేసి ఇచ్చిన ఇళ్లు చిన్నపాటి వర్షానికి కూడా ఉరుస్తున్నాయి. ఈ వర్షానికి అడ్డుగా ఇళ్లపై తారు పట్టాలు కప్పుకుని జీవనం సాగిస్తున్నారు.ముఖ్యంగా ఈ గ్రామస్తులకు ఎలాంటి మౌలిక వసుతులు లేకపోవడంతో ఈ గ్రామం నుండి మరోక గ్రామానికి వలసలు వెళ్లిపోతున్నారు. దట్టమైన ముళ్లపొదలు మధ్య నివాసం ఉంటున్నారు. ఈ గ్రామం నుంచి రాక పోకలు పోవడానికి రోడ్డు కూడా గుంటలు మయంగా ఏర్పాడ్డాయి.

రాష్ట్ర ఎస్టీ కమీషనర్ సభ్యులు వచ్చాడు... హామీలు ఇచ్చాడు... వెళ్లిపోయాడు...

గత సంవత్సరం ఈ గిరిజనల కాలనీకి రాష్ట్ర ఎస్టీ కమీషనర్ సభ్యులు శంకర్ నాయక్ మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి ఇళ్లు మంజూరు చేస్తామని హామి ఇచ్చారు.అదే విధంగా తాగునీరు,వీధులను శుభ్రం చేసి సిసి రోడ్లు, అదే విధంగా రాకపోకలు పోవడానికి రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ముఖ్యంగా ఎన్నో ఏళ్లగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరు చేస్తామని ఎన్నో ఆశలను గిరిజనలకు పెట్టారు. నేటికి 7 నేలలు పూర్తి అవుతున్నా ఎక్కడ వేసిన గొంగలు అక్కడే ఉన్నాయి. ఇప్పటికైనా సంబందిత అధికారులు పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

అమ్మవారి వసంతోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి) ఊంజల్ సేవ, రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనం ఇవ్వను న్నారు. ఆ తరువాత మహ పూర్ణాహుతితో అమ్మవారి వసంతోత్సవాలు ముగియనున్నాయి.ఈ కార్యక్రమంలో టిటిడి ఆలయ అర్చకులు శ్రీ బాబు స్వామి, డిప్యూటీ ఈవో శ్రీ గోవింద రాజన్, సూపరింటెండెంట్ శ్రీ రమేష్, ఆలయ ఇన్స్పెక్టర్ చలపతి, సుబ్బరాయుడు , విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా శివనాధపురంలో జాతర

విశాలాంధ్ర-తొట్టంబేడు: మండలంలోని శివనాధపురంలో మంగళవారం గంగ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవమూర్తిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. గుమ్మడికాయతో దిష్టితీసి కొట్టి అమ్మవారి మునుగును తొలగించి జాతర సంబరాలను చేసుకున్నారు. సప్పరంలో అమ్మ వారిని అధిష్టించి గ్రామంలో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారికి గ్రామానికి చెందిన ప్రభాకర్ నగదుతో కూడిన మాలను అలంకరించారు. అంతకుముందు భక్తులు అంబళ్లు పోశారు. ఆ తర్వాత ఉత్సవం సాగింది. సుమారు నాలుగు గంటల పాటు గ్రామోత్సవం సాగింది. అనంతరం అమ్మవారు ఆలయంలో కొలువదీరారు . అమ్మవారి ముందు గరిగె ఉత్సవం సాగింది . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కృష్ణమూర్తి, రాజప్రకాష్, భాస్కర్, చంద్రబాబు, ప్రభాకర్, గోపి, సెల్వరాజ్, ప్రకాష్, కనికాచలం, కమిటీ సభ్యులు జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. జాతరలు సంప్రదాయాలకు ప్రతీకలని పలువురు గ్రామస్తులు తెలిపారు.

డాక్టర్లు అందుబాటులో ఉండాలి

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా పలువు రు సభ్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు సిబ్బంది అందు బాటులో ఉండడం లేదని ఆరోపించారు. ఈ సమావేశం లో జెడ్ పి సి ఈ ఓ రవి కుమార్ నాయుడు, డిప్యూటీ సి ఈ ఓ జుబేదా బేగం, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నదని ప్రజలకు సత్వరమే వైద్య సేవలు అందించేందుకు అనుగుణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉండడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని ఈ దిశగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పనిచేయాలని సూచించారు. స్థాయి సంఘ సమావేశాలలో వివిధ అంశాలపై జరిగిన చర్చలో భాగంగా సభ్యులు చర్చించిన అంశాల పై సంబంధిత శాఖలకు చెందిన అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి అధిక ప్రాధాన్య ఇస్తున్నట్లు తెలిపారు. డిఆర్డిఏ ద్వారా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రతి నెల 5,60,785కి పెన్షన్ ల పంపిణీ చేపడుతున్నామని ఏప్రిల్ 2024 నుండి ఏప్రిల్ 2025 వరకు రూ.2,585 కోట్లు పంపిణీ చేశామని, 2024- 25 సంవత్సరానికి బ్యాంక్ లింకేజీ ద్వారా 29,426 మందికి రూ.2970 కోట్లు, స్త్రీ నిధి ద్వారా 67,535 స్వయం సహాయక సభ్యులకు రూ.427.92 కోట్లు పంపిణీ చేశామని డి ఆర్ డి ఏ అధికారులు సభకు వివరించారు. 2024-25 వ విద్యా సంవత్సరానికి గానూ ఉమ్మడి జిల్లాలో 4,737 పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం లో భాగంగా 2,85,900 మంది విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహార భోజనం అందిస్తున్నామని డి ఈ ఓ తెలిపారు. ఎన్ టి ఆర్ వైద్య సేవ ద్వారా ఏప్రిల్ 2024 నుండి మార్చి 2025 వరకు 35905 మందికి చికిత్స లు చేశామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వివరించారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఉమ్మడి జిల్లాలో ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా రూ.19 కోట్ల తో 3480 సి సి రోడ్ ల నిర్మాణ పనులను ప్రారంభించి 2913 పనులు పూర్తి చేశామని, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన కింద రూ.18 కోట్లతో 23 పనులు మంజూరు చేశామని పంచయతీ రాజ్ ఎస్ ఇ సభకు వివరించారు. గ్రామీణ నీటి పారుదల శాఖ ద్వారా ఉమ్మడి జిల్లాలో జల్ జీవన మిషన్, యం పి ల్యాడ్స్, జెడ్ పి పనులు మొత్తం 5880 పనులు మంజూరు చేసి రూ.17.15 కోట్లతో 4,213 పనులు పూర్తి చేశామని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు సభకు వివరించారు. జిల్లాలో వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగు నీటి సమస్యను అధిగమించడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రహదారులు భవనముల శాఖ ద్వారా జిల్లాలో గుంతలు పూడ్చే కార్యక్రమం కింద రూ. 20.96 కోట్ల తో 289 పనులు మంజూరు కాగా 284 పనులు పూర్తి చేయడం జరిగిందని, ఎం డి ఆర్ ప్లాన్ కింద 42 పనులు రూ.26.53 కోట్లతో మంజూరు కాగా పనులు పూర్తి చేయడం జరిగిందని ఆర్ అండ్ బి అధికారులు వివరించారు.వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా 2024 - 25 సంవత్సరానికి గాను మార్చి 25 నందు 2,867 వ్యక్తిగత వ్యవసాయ పనిముట్ల ను 5.5 కోట్లతో మంజూరు చేయడం జరిగిందని,ఇందులో ఇప్పటి వరకు 2,377 పనిముట్ల కు 3.79 కోట్ల సబ్సిడీతో 2,377 మంది రైతులకు అంద జేయడం జరిగిందని వ్యవసాయ అధికారి సభలో వివరించారు. ఉద్యానవన శాఖ ద్వారా ఉద్యాన పంటల విస్తరణ పథకం కింద 40 శాతం రాయితీ తో మామిడి,దానిమ్మ, అరటి,బొప్పాయి,అవకోడా, తదితరుల పంటసాగు విస్తీర్ణం పెంచడానికి రాయితీ అందించడం జరుగుతున్నదని, సామూహిక వ్యక్తిగత పంటకు పంటలకు 50% రాయితీపై నీటి వసతి ని కల్పించడం జరుగుతుందని మామిడి కాయల నాణ్యత పెంచడానికి కవర్లు అందజేస్తున్నామని ఉద్యాన శాఖ అధికారి వివరించారు.ఈ సమీక్షలో భాగంగా అన్ని శాఖలకు చెందిన ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన అధికారులు తప్పక హాజరు కావాలని చైర్మన్ తెలిపారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గంగమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని బీపీఅగ్రహారంలో అంగరంగ వైభవంగా గంగమ్మ జాతర జరిగింది. అమ్మవారిని బొజ్జల సురేద్రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలంతా ఎల్లపుడు అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి కోరుకున్నట్లు తెలిపారు. కాగా మహిళా భక్తులు పెద్ద ఎత్తున ఆలయం వద్ద పొంగళ్లు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

పీ4పై వైసీపీ విషప్రచారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 విధానంపై వైసీపీ విషప్రచారం చేస్తోందని టీడీపీ రాష్ట్ర బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్‌రావు ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అబద్దాలతో పాలన సాగించిన వైసీపీని భరించలేక ప్రజలు మూలన కర్చోబెట్టారన్నారు. అయినా వారి తీరు మారడం లేదని తెలిపారు. నైతిక విలువ, ప్రజాస్వామ సూత్రాలకు పాతరేసి విద్వేషపూరితంగా పీ4 పేదరిక నిర్మూలన కార్యక్రమంపై విష ప్రచారం చేస్తున్నారన్నారు. ఇలాంటి వారిని సమాజానికి దూరంగా తరిమివేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సాక్షి పత్రిక కొనుగోలు కోసం ఒక్కో వాలంటీర్‌కు నెలకు రూ.200 చొప్పున చెల్లించేందుకు జీవో జారీ చేసి రూ.203కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఐప్యాక్‌కు నిధుల మళ్లింపుపై విచారణ చేస్తే దోషులు బయటపడుతారన్నారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల రవి, నాయకులు మునిరాజా యాదవ్, కోట చంద్రశేఖర్, బీమాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిపై అసభ్యప్రవర్తన

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలంలోని చెన్నూరు గ్రామం లో నాలుగేళ్ల చిన్నారిపై ఓ వృద్దుడు అసభ్యకరంగా ప్రవర్తించడంతో స్థానికులు ఆ వృద్దుడికి దేహశుద్ధి చేసిన సంఘటన మం గళవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు... చెన్నూరు గ్రామంలో 50 ఏళ్ల మస్తాన్ అనే వృద్దుడు నివాసం ఉంటున్నాడు. మంగళవారం అదే ప్రాంతానికి చెం దిన నాలుగేళ్ల చిన్నారి ఆటలాడుతుండగా గమనించిన వృద్దుడు ఆ చిన్నారిపై అసభ్యకరంగా ప్రవర్తిస్తుండడంతో చిన్నారి కేకలు వేసింది. దీనిని గమనించిన స్థానికులు ఆ వృద్దుడును పట్టుకుని దేహశు ద్ధి చేశారు. దీంతో అతను అక్కడి నుంచి పరారయ్యాడు.

సీబీఎస్ఈ 'పది' ఫలితాల్లో తాటిపర్తి తన్విశ్రీ రికార్డు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కేంద్ర విద్యాశాఖ వారు మంగళవారం విడుదల చేసిన సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాల్లో శ్రీకాళహస్తి మండలం ఎంపేడుకు చెందిన తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి కుమార్తె తాటిపర్తి తన్విశ్రీ విశేష ప్రతిభ కనబరచింది. 'పది'లో తన్విశ్రీ 96శాతం మార్కులు సాధించి రికార్డు సృష్టించింది. ఈ బాలిక తిరుపతి సమీపంలో ఐతేపల్లె వద్ద గల కాందూర్ పాఠశాలలో చదవింది. కాందూర్ పాఠశాలలో తన్విశ్రీ మొదటి స్థానంలో నిలిచింది. గ్రామీణ ప్రాంతంలో జన్మించిన తన్విశ్రీ సీబీఎస్ఈ పది ఫలితాల్లో 96శాతం మార్కులు సాధించడం రికార్డు అని పలువురు అంటున్నారు. తన్విశ్రీని ఆ బాలిక తాత తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి, నాన్న తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి, కుటుంబ సభ్యులతో పాటు పలువురు అభినందించారు. తన్విశ్రీ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలను అధిష్టించాలని వారు కోరుకున్నారు.

ఆవాస్ వసతి గృహాలను సమగ్ర శిక్షణ అధికారుల సందర్శన

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాస్ వసతి గృహాలను సమగ్ర శిక్షణ అధికారులు సిఎంఓ సురేష్, సమగ్ర శిక్ష, ఏఎల్ఈఎస్ఏసిఓ చంద్రశేఖర్ నాయుడు, భువనేశ్వరి, ఏఎల్ఈఎస్సిఓ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు వసతి గృహంలో జరుగుతున్న వేసవి క్యాంప్ కార్యాచరణలు, విద్యార్థుల అభ్యాసాలు, ఇతర ఆపద్ధర్మ కార్యాచరణలను సమీక్షించారు. పిల్లల ప్రతిభను మెచ్చి వారికి ప్రోత్సాహం అందించారు. అలాగే, వసతి గృహానికి సంబంధించిన రాజిస్టర్లు, హాజరు పుస్తకాలు, రికార్డులు అన్నిటిని పరిశీలించారు. సీఎంఓ సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం వసతి గృహంలో 70 మంది విద్యార్థులు ఉన్నారని, అదనంగా 30 సీట్లు పెంచే అవకాశం ఉందని తెలిపారు. ఈ కొత్త సీట్లు 9, 10వ తరగతుల ఆర్ఫాన్ విద్యార్థులకు కేటాయించి, వారికి ఉచిత భోజన వసతి కల్పించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ నిర్వాహకులు శాకం కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానికి దైవబలం మెండుగా ఉండాలని ప్రార్థించా : ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర -తిరుపతి : ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్థాన్ కు గుణపాఠం నేర్పిన సైనికులకు, దేశాన్ని ఏకతాటిపై నిలిపిన ప్రధానమంత్రి నరేంద్ర మోదికి తిరుత్తుణి సుబ్రమణ్యా స్వామి ఆశీశ్శీలు మెండుగా ఉండాలని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. సైనికులకు, దేశ నాయకత్వానికి దైవబలం తోడుగా ఉండాలని షష్ఠ షణ్ముక ఆలయాల్లో పూజలు చేయాలని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశించడంతో తిరుత్తుణి సుబ్రమణ్యా స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పూజలు నిర్వహించారు. పూజల అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ పహల్గాంలో 26మంది యాత్రికులను ఉగ్రవాదులు హతమార్చిన తీరు పవన్ కళ్యాణ్ ను కలిచివేసిందన్నారు. ఆయుధసంపత్తి, సాంకేతిక పరిజ్ఞానం సైనికులకు ఉన్నా దైవబలం ఉండాలనే సంకల్పంతో షష్ఠ షణ్ముక ఆలయాల్లో జనసేన ప్రజాప్రతి నిధులు మంగళవారం పూజలు నిర్వహించి ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. సైనికులతో పాటు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై దైవబలం మెండుగా ఉండాలని తిరుత్తుణి సుబ్రమణ్య స్వామిని మొక్కుకున్నట్లు ఆయన చెప్పారు. దేశరక్షణ కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకునే నిర్ణయాలను జనసేన బలపరుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తాతినేని వెంకటేశ్వర రావు, ఎస్సీ కార్పోరేషన్ డైరక్టర్ యుగంధర్, వన్నెకుల క్షత్రియ కార్పోరేషన్ డైరక్టర్ బాలసుబ్రమణ్యం, కార్పోరేటర్లు నరసింహాచ్చారి, నరేంద్ర, జనసేన కార్పోరేటర్లు ఎస్కే బాబు, సికే రేవతి, దూది కుమారి, పొన్నాల చంద్ర, కుడితి సుబ్రమణ్యం, వరికుంట్ల నారాయణ, తిరుత్తుణి వేణుగోపాల్, దూది శివ కుమార్, యాదవ కృష్ణా, సికె రవి, రాజా రెడ్డి, హరిశంకర్, ఆకేపాటి సుభాషిణి, కీర్తన, ఆకుల వనజ, బాబ్జి, కెఎంకే కుమార్, ఆర్కాట్ కృష్ణప్రసాద్, పగడాల మురళీ, రాజేష్ యాదవ్, సుధాకర్, నగరి పిఓసి మెరుపుల మహేష్, లక్ష్మీపతి, మునస్వామి, రాజేష్ ఆచ్చారి తదితరులు పాల్గొన్నారు.

సత్యమతల్లికి సారె సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర - పాకాల : చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని మంగళవారం పాకాల పట్టణంలోని సత్యమతల్లికి సారె సమర్పించారు. స్థానిక పట్టణంలోని సత్యమ్మ గుడి వద్ద నిర్వహిస్తున్న సత్యమ్మ తల్లి జాతర సందర్భంగా స్థానికుల ఆహ్వాన మేరకు పులివర్తి నాని జాతరకు విచ్చేశారు. ఆయనకు ఆలయ కమిటీ నిర్వాహకులు ,స్థానికులు మంగళ వాయిద్యాలతో,వేద పండితుల మంత్రోచ్చరణలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం పులివర్తి నాని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - పెనుమూరు : పెనుమూరు మండల కేంద్రంలోని పెనుమూరు పంచాయతీ నందు గుట్ట కింద పల్లి హరిజనవాడ గ్రామంలో మంగళవారం సాయంత్రం ప్రభుత్వ విప్ జీడి నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వియ్యం థామస్ గారు ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం గుట్ట కింద పల్లి హరిజనవాడలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల యొక్క సమస్యలను తెలుసుకుని వారికున్నటువంటి సమస్యలను కరపత్రాలతో తీసుకుని సంబంధిత అధికారులకు అందజేసి సమస్యల పరిష్కారం అయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి తదుపరి రెవిన్యూ సంబంధమైనటువంటి విషయాలు కానీ రోడ్లు మరియు కాలనీ ఇండ్లు పెన్షన్లు ఇతర సమస్యలు ఏమైనా ఉంటే వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రవణ్ కుమార, ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డ, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి. మండల అధ్యక్షులు రుద్రయ్య నాయుడు. పంచాయతీ సెక్రెటరీ ప్రభు కిరణ్. దళిత నాయకుల తలారి నాగరాజు చిరంజీవి రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు నమోదులో సచివాలయ సిబ్బంది అవగాహన లోపం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండలంలో కొత్త రేషన్ కార్డుల మార్పులు చేర్పులు విషయంలో సచివాలయ సిబ్బంది అవగాహన లోపం ఉన్నది. బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని సచివాలయం మినహాయించి మిగిలిన సచివాలయాలలో ఈ కార్యక్రమం పడకేసినట్లు తెలుస్తుంది. రేషన్ కార్డులను ఏడు విధాల సౌకర్యాలను కల్పిస్తూ జిల్లా సంయుక్త కలెక్టర్ వారు పౌరసరఫరాల శాఖ ద్వారా కల్పించడం జరిగింది . ఈనెల ఏడవ తేదీన ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం బుడిబుడి నడకలు వేస్తున్నది కొన్ని సచివాలయాలలో ఈ తేదీకి కూడా రేషన్ కార్డులకు సంబంధించి ఎటువంటి సేవలు అందించకపోవడం గమనార్హం సచివాలయ సిబ్బందిశిక్షణ లోపం వలననో లేక ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన ఏడు రకాల సేవలు కంప్యూటర్లలో లోపము వలననో గాని ఇప్పటికీ ఉద్యోగస్తులు సరైన సేవలు అందించలేకపోతున్నారు.ఏడుసేవలలో1. కొత్త కార్డుల కొరకు 2.సభ్యుల చేర్పుల కొరకు (వివాహమైన వారిని కూడా)3. బియ్యం కార్డు నుండి సభ్యుల విభజన 4. బియ్యం కార్డులో సభ్యుల తొలగింపు (చనిపోయిన వారికి మాత్రమే)5. కార్డుల రద్దు 6. బియ్యం కార్డు చిరునామా మార్పు 7. ఆధార్ కార్డులో అడ్రస్సుల సర్దుబాటు సేవలలో ఉన్నవి వీటిలోని కొన్ని సేవలు కావలసి వచ్చి ప్రజలు సచివాలయానికి వస్తే వాటిని సరిచేసే విధానాలు తెలియక సచివాలయ సిబ్బంది వెనుకకు పంపిస్తున్నారు.

జూన్ నెల ఏడవ తారీకు గడువు ముగుస్తుంది. కాబట్టి అనేక సంవత్సరాల నుండి వేచిఉన్న ఈ అవకాశం కోసం ప్రజలు పడిగాపులు కాస్తున్నారు .గడువుకుముందే 100% సేవలు అందించినట్లయితే బాగుండునని మండల ప్రజలు తెలియజేస్తున్నారు . ఈ విషయమై మండల తహసిల్దార్ ప్రసన్న కుమార్ ను వివరణ కోరగా 15 సంవత్సరాలు లోపు వారిని చేర్పులలో నమోదు చేయలేకపోతున్నారని వ్యక్తులను తీసివేయడం కూడా కుదరడం లేదని ఎవరికైనా సమస్య ఉన్నట్లయితే అర్జీల రూపంలో తమకు తెలియచేసినట్లయితే కలెక్టర్ వారికి విన్నవించుకొని సరిచేస్తామని తెలియచేయడం జరిగింది.

సబ్సిడీపై పశువుల దాణా పంపిణీ

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని పెద్దరామాపురం రైతు సేవా కేంద్రం పరిధిలోని ఎస్సీ, ఎస్టీ పాడి రైతులకు మంగళవారం సబ్సిడీపై పశువుల దాణా పంపిణీ చేశారు రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 50% సబ్సిడీతో పశువుల దాణా సరఫరా చేస్తోంది.పశువుల దాణా ఒక బస్తా ధర 1110 రూపాయలు కాగా 50% సబ్సిడీ తో 555 రూపాయలకు రాష్ట్ర ప్రభుత్వం పాడిరైతులకు అంది స్తోంది . ఇందులో భాగంగా మంగళవారం పెద్దరామాపురం రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ రాజమ్మ, పశు వైద్యులు పవన్ కుమార్ ల సమక్షంలో రైతులకు పశువుల దాణా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకురాలు హిమబిందు, గ్రామ వ్యవ సాయ సహాయకురాలు ఈశ్వరి, టీడీపీనాయకులు, అనంతనేని బాలాజీ. ఉమాపతి, మోహనకృష్ణ . చలపతి తదితరులుపాల్గొన్నారు

సంతాన సాఫల్యతపై అవగాహన

విశాలాంధ్ర - గూడూరు : సంతాన సాఫల్యత పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో జరుగుతున్న వయాసిస్ జననీ యాత్ర గూడూరు పట్టణానికి చేరుకుంది . సంతాన సాఫల్యతపై పిల్లలు లేని తల్లిదండ్రులకు అవగాహన ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపును రోటరీ మాజీ డిస్టిక్ గవర్నర్ కొణిదల మునిగిరీష్ ప్రారంభించారు. వయాసిస్ ఫెర్టిలిటీ హెడ్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ మదర్స్ డే సందర్భంగా నెలరోజుల పాటు ఆంధ్ర తెలంగాణలో జనని యాత్ర నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సంతానోత్పత్తి తగ్గడానికి ముఖ్య కారణం సరైన వయసులో వివాహం చేసుకోకపోవడం ఉద్యోగరీత్యా ఆలస్యంగా పిల్లలను కనడం అని అన్నారు. సంతాన ఉత్పత్తిని పెంచేందుకు జననీ యాత్ర జరుగుతుందని పేర్కొన్నారు. ఈశిబిరంలోరాజేష్, శశిధర్, తిరుపతి బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు

వడ దెబ్బపై అవగాహన

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలం కనమనంబేడు పంచాయతీ జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ కూలీ కార్మికులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విద్యాసాగర్ మంగళవారం వడ దెబ్బ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పనిచేస్తున్న కూలీలకు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఉష్ణోగ్రతలు ఎక్కువ నమోదు చేసుకోవడంతో వాతావరణంలో ఎక్కువ వేడి ఉండడం వలన ఎండలో పనిచేసేటటువంటి వారికి శరీరంలోని నీరు లవణాలు అన్నీ ఆవిరైపోవడం వలన ఉష్ణోగ్రతను నియంత్రించే "హైపోతలమస్" నియంత్రణను కోల్పోవడం ద్వారా వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుంది. కాబట్టి ఉపాధి హామీ పనికి కూలీలు పొలం పని చేసే వాళ్ళు, వివిధ రకాల పనుల పై మరియు ఎండలో పనిచేసే వాళ్లు ఎండలో తిరిగినప్పుడు నీరసంగా ఉండటము కళ్ళు తిరగడం వాంతులు కావడం విపరీతమైన చెమటలు పట్టడం మొదలైన లక్షణాలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స తీసుకోవలసినదిగా వైద్యాధికారి తెలిపారు ఈ కార్యక్రమంలో డి ఎన్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం రత్నమ్మ ఉపాధి హామీ సూపర్వైజర్ కూలీలు పాల్గొన్నారు.

బంగారమ్మ ఆలయంలో అభిషేకాలు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటిన గరంలోని శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చి పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకు న్నారు. తిరుపతి జాతర సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శిం చుకున్నారు. కొందరు భక్తులు వేపాకు చేతులు పట్టుకుని ఆలయ ప్రదక్షిణ చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపా ధ్యక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్, యువత భక్తులు పాల్గొన్నారు.

వీరభద్రుని ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు మునిమో హన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఉభయ దాతలుగా గుమ్మడి సుధాకర్ రావు, ప్రమీలమ్మ, వారి కుమారుడు పెళ్లి రోజు సందర్భంగా గుమ్మడి శశిధర్, పూజితలు వ్యవహరించారు.

20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- ఏఐటీయూసి, సీఐటీయూ జిల్లా కార్యదర్శుల పిలుపు

విశాలాంధ్ర -చిత్తూరు : దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటిష్ నాటి కాలంలో పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను, 44 లేబర్ కోడ్ లను 4 కోడ్ గా మార్చి పెట్టుబడిదారులకు కార్మికుల శ్రమను దోచిపెడుతున్నారని విమర్శించారు,లేబర్ కోడ్ లను రద్దుచేసి, కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, 12వ పిఆర్సి అమలు చేయాలని, రైతుల, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కరించాలని ప్రధాన డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాల నిర్వహిస్తున్నటువంటి మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి టి.కోదండయ్య సిఐటియు జిల్లా కార్యదర్శి కాంజీవరం సురేంద్ర పిలుపునిచ్చారు.మంగళవారం చిత్తూరు ఎన్జీయూ భవన్‌లో ఏఐటీయూసీ, సిఐటియు జిల్లా ముఖ్యుల సమా వేశం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కోదం డయ్య సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాంజీవరం సురేంద్ర, సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్. నాగరాజు పాల్గొని మాట్లా డతూ దేశంలో నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాడి సాధిం చుకున్న కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను చట్టాలను తుంగలో తొక్కుతున్నాడని, దేశంలో కార్మికుల శ్రమతో సంపాదించిన దేశ ఆర్థిక సంపదను ఆదాని,అంబానీ కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడమే కాకుండా కార్మికులను బానిసలుగా చేస్తున్నాడని వారు తీవ్రంగా విమర్శిం చారు.. దేశానికి వెన్నెముకగా ఉన్న కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలన్నీటిని తన రాజకీయ ఆర్థిక మిత్రులైన ఆదాని అంబానీలకు కట్టబెడుతూ ప్రవేట్ పరం చేస్తున్నాడని ఇలాంటి వ్యతిరేక విధానాలను అడ్డుకోవాలని వారన్నారు.. దేశంలో కోట్లాది మంది అసంఘటితరంగ కార్మికులు, స్కీమ్ మహిళ కార్మికులు కనీస వేత నాలకు దూరంగా కష్టపడి శ్రమ చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థల్లో సంక్షేమ పతకాలు ప్రజలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అలాంటి వారికి వేతనాలు పెంచడంలో కేంద్ర ప్రభు త్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు.. తక్షణమే నెలకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.. ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. భవన నిర్మాణ కార్మిక కార్మికులకు ఏర్పాటుచేసిన సంక్షేమ బోర్డు వలె ఆటో,హమాలీ కార్మికులకు సంక్షే మ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు పాటుపడాలన్నారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్మిక, రైతు, వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20వ తారీకున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జిల్లాలో ఉన్న సంఘటిత రంగాల కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాంజీవరం సురేంద్రన్,ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కోదం డయ్య, సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు,అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షకీలా, సిఐటియు జిల్లా నాయ కులు బాలసుబ్రమణ్యం,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు సతీష్,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జ్యోతి, ఆటో యూనియన్ నాయకులు అయ్యప్ప, హెచ్ బాలాజీ రావు, మహి ళా సంఘం నాయకులు చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - తడ : పిడుగుపాటుకు గురై మృతి చెందిన తడ పంచాయతీ సున్నపుబట్టి వీదికి చెందిన డేవిడ్ కుటుంబాన్ని మంగళవారం సూళ్లూరుపేట శాసన సభ్యులు నెలవల విజయశ్రీ సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుం బానికి అన్నివేళలా అండగా ఉంటామని ప్రభుత్వం నుండి అం దవలసిన నష్టపరిహారం త్వరగా అందేలా చూస్తా నని బాధితులకు భరోసా కల్పించారు. ఈమె వెంట తడ మం డల తెలుగుదేశంపార్టీ నాయకులు కామిరెడ్డి మురళిరెడ్డి, రవిరెడ్డి, పిల్లి చెల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నగిరిలో కంచి గరుడ సేవలో

పుత్తూరు స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు

విశాలాంధ్ర - పుత్తూరు : మంగళవారం నగిరి కరిమాణిక స్వామి టెంపుల్ నందు కంచి గరుడ సేవ ఉదయం 6:30 నుండి 11 గంటల వరకు నగిరి పురవీధులలో ఊరేగింపు నిర్వహించడం జరిగినది ఈ ఊరేగింపు ఇరువైపులా భక్తుల రద్దీని భక్తులకు ఎటువంటి అవాం ఛనీయ కార్యక్రమాలు జరగకుండా సేవలను జిల్లా ఆర్గనైజింగ్ కమిష నర్ ఏ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మరియు జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్ పర్యవేక్షణలో 30 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలను అందిం చారు. ఈ కార్యక్రమంలో గైడ్ కెప్టెన్ లక్ష్మి రేంజర్ లీడర్ యువ శ్రీ భూ లోకేశ్వరి, ఓవియా ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

సిబిఎస్ఈ ఫలితాల్లో శ్రీ సిటీ విద్యా సంస్థల విజయకేతనం

విశాలాంధ్ర-సత్యవేదు: సిబిఎస్ఈపరీక్షా ఫలితాల్లో శ్రీసిటీలోని చిన్మయా,అకార్డ్ విద్యాసంస్థలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి.మంగళవారం వెలువడిన పరీక్ష ఫలితాల్లో చిన్మయా విద్యాలయ నుంచిపది పరీక్షలలోఉత్తీర్ణతసాధించిన 57 మంది విద్యార్థులలో16 మందిడిస్టింక్షన్,29 మంది ఫస్ట్ క్లాస్,12 మంది సెకండ్ క్లాస్‌పొందారు.వీరిలో ఎస్.కవినాయ (93 శాతం), కె.జోష్నవి (88.8 శాతం), ప్రశాంత్ రాజ్ (87.2 శాతం) మార్కులతో టాప్ స్కోరర్లుగా నిలిచారు.పన్నెండవ తరగతి పరీక్షలలో 18 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా, ఆరుగురు డిస్టింక్షన్,మిగిలిన వారు ఫస్ట్ క్లాస్ మార్కులు సాధించారు.వీరిలో కె.లోకేష్,ఎ.లోకేష్ రెడ్డి, ఎస్.చరణ్ వరుసగా 93 శాతం,83.4 శాతం, 82.4 శాతం మార్కులతోటాపర్లుగా నిలిచారు. చిన్మయా విద్యాలయకుసంబంధించి వరుసగా 9వ సారి పదవతరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణతసాధించినట్లుప్రిన్సిపాల్ కె.భువనేశ్వరి తెలిపారు. అలాగే పన్నెండు తరగతి పరీక్షలలోఇది రెండవబ్యాచ్ కాగా, ఇందులోనూ 100 శాతం ఫలితాలతో అద్భుతమైన ఫలితాలు పాఠశాలకు దక్కిందన్నారు.అకార్డ్ స్కూల్కు సంబంధించి వరుసగా రెండవ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో100 శాతం ఉత్తీర్ణత పొందారు.ఉత్తీర్ణులైన 29 మందిలో 11 మంది డిస్టింక్షన్,9 మంది ఫస్ట్ క్లాస్, 6 మంది సెకండ్ క్లాస్,ముగ్గురు థర్డ్ క్లాస్‌పొందారు.ఆర్.ఏ.ఆమేక92.6 శాతం, కళాత్మికతులసి 92.4 శాతం,తాతా లోహిత 89 శాతం మార్కులతోటాపర్లుగా నిలిచారని ప్రిన్సిపాల్ బృందా ప్రకటించారు.మంచి ఫలితాలు సాదించినందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకుశ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో అభినందనలు తెలిపారు.

చిత్తూరు నడిరి గంగమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పూతలపట్టు: నడివి గంగమ్మను దర్శించుకున్న దర్శించుకున్నారు. మంగళవారం చిత్తూరులోని బజారు వీధిలో ప్రతి చించిన నడేద గంగమ్మ వారిని దర్శించి ఆశీ స్సులు అందుకున్నారు. అనంతరం అర్చకులు అమ్మవారు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం నడివీధి గంగమ్మ జాతరలో ఆయన పాల్గొన్నారు .ఈ సందర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు .ఏ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చిత్తూరు జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు హరిబాబు నాయుడు ,బంగారుపాలెం మండల క్లస్టర్ ఇన్చార్జి ధరణి నాయుడు, మరియు నాయకులు పాల్గొన్నారు.

టిడిపి చంద్రగిరి పట్టణ అధ్యక్షులుగా సక్కూరు ధనంజయ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: తెలుగుదేశం పార్టీ చంద్రగిరి పట్టణ అధ్యక్షులుగా సక్కూరు ధనంజయ రెడ్డిని ఎన్నుకున్నారు. పట్టణంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశమై సీనియర్ నాయకుడు సేవా కార్యక్రమాలలో ముందుంటున్న సక్కూరు ధనంజయ రెడ్డిని చంద్రగిరి పట్టణ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడుగా రూప్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కందాటి హరిప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు పల్లెనేని సుబ్రహ్మణ్యం నాయుడు, చిత్తూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గౌస్ బాష, సీనియర్ నాయకులు వీరంగారి రమేష్ రెడ్డి, ఎజిపల్లి బాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన వారిని మండల నాయ కులు కార్యకర్తలు అభిమానులు అభినందనలు తెలిపి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రాయల్, రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి, తులసీశ్వర రెడ్డి, గురవారెడ్డి, లీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైలు నుండి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



విశాలాంధ్ర - తడ : అక్కంపేట తడ రైల్వే స్టేషన్ల మధ్యలో బోడి లింగాలపాడు సమీపంలో సుమారు 35 40 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి గుర్తు తెలియని రైలు నుండి పడి మృతి చెందిన సంఘటన మంగళవారం తెల్లవారుజా మున చోటుచేసుకుంది. సూళ్లూరుపేట జిఆర్పి ఓపి ఎస్సై చెన్నకేశవ సమాచారం మేరకు అక్కంపేట తడ రైల్వే స్టేషన్ల మధ్యలో బోడిలింగాలపాడు గ్రామ సమీపంలో రైల్వే లైన్ ఎగువమార్గంలో కిలోమీటర్ 70/5-7 పోల్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందివున్నట్లు తడ రైల్వే స్టేషన్ ఎస్ ఎం సమాచారం మేరకు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా గుర్తు తెలియని రైలు నుండి గుర్తు తెలియని వ్యక్తి సుమారు 35,40 సంవత్సరాల వయసు గల తెలుపు నలుపు పడవ గళ్ళ చొక్కా సిమెంటు కలర్ ఫాంటు ధరించి ఉన్నాడని మెడలో నల్లని దారం కలిగి ఉన్నాడని మృతదేహాన్ని సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించామని ఆచూకీ తెలిసినవారు ఈ నంబర్లకు 9440904877 , 7036043535 ఫోన్ చేయగలరని రైల్వే ఎస్ఐ పేర్కొన్నారు.

నేడు కుట్టు మిషన్ల శిక్షణా కేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేయండి : ఎంపీడీఓ

విశాలాంధ్ర - రామకుప్పం : మండల కేంద్రమైన మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మిట్టపల్లి వద్ద ఉన్న మహిళా సమాఖ్య కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నేడు ఉదయం 11 గంట లకు మహిళలకు టైలరింగ్ శిక్షణా కేంద్రం ప్రారంభ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్సీ కంచర్ల శ్రీకాంత్ మరియు ఏపిఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం లు పాల్గొననున్నారని మండల అభివృద్ధి అధికారి మురళీధర్ రెడ్డి ఓ ప్రకటన ద్వారా కోరారు ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎంపీపీ సులోచన గుర్రప్ప వైస్ ఎంపీపీ వెంకట్రామే గౌడు లతో పాటు కార్యక్రమానికి మండల పరిధి లోని సర్పంచులు ఎంపిటిసిలు , ప్రజా ప్రతినిధులు తదితరులు తప్పకుండా పాల్గొనాలని అందులో ఆయన కోరారు.

ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాలలో

అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు సన్మానం

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడు పేటలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే తన నివాసంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు విద్యారంగంలో మార్పులు తీసుకువస్తూ విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యంతో కలిసి ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తూ ఆరు మండలాల పరిధిలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను అభినందించి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే విజయశ్రీతోపాటు, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యంలను ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్కరించారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన నగదు చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యలో ఉన్నతంగా రాణించి తోటి వారికి సహాయ పడాలన్న ఆలోచన పెంపొందించుకోవాలన్నారు

అమ్మవారి కుంకుమతో వీర జవాన్ చిత్రం

అభినందించిన కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: వీరజవాన్ మురళి నాయక్ చిత్రాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందజేసేందుకు తిరుపతి జిల్లాకు చెందిన చిత్రకారుడు చిరంజీవి అమ్మవారి కుంకుమతో మురళి నాయక్ చిత్రపటాన్ని చిత్రీకరించి జిల్లా కలెక్టర్ కు అందజేయగా జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ చిత్రకారున్ని అభినందించారు.

ఓడూరుకు రాష్ట్ర కార్యదర్శి పదవి

విశాలాంధ్ర-నాయుడుపేట: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా, సూళ్ళూరుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఓడూరు గిరిధర్ రెడ్డిని "పార్టీ రాష్ట్ర కార్యదర్శి" గా నియమించడమైనది. తాడేపల్లి కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు.

పసుపులేటిని సన్మానించిన జనసేన నాయకులు

విశాలాంధ్ర: వెంకటగిరి: జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు మరియు జనసేన పార్టీ పీఏసీ సభ్యులు అయినటువంటి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు ఆయనకు అభినందనలు తెలుపుటకు ఈరోజు వెంకటగిరి నియోజకవర్గం నుండి జనసేన పార్టీ నాయకులు తోట కృష్ణయ్య మరియు కందాల తిరుపాలు మరియు గ్రంధి సురేష్ మరియు పవన్ కుమార్ లు కలిసి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తిరుపతిలో ఆయన నివాసము నందు కలిసి ఆయనకు అభినందనలు తెలియజేయడమైనది

మనుషులు నటించడం మాని, జీవితానికి అర్థం తెలుసుకొని

బాధ్యతతో జీవించాలి

ప్రముఖ కవి, రచయిత, హైదరాబాద్ యోగాలయా మాస్టర్ విశ్వర్షి వాసిలి వసంత కుమార్

విశాలాంధ్ర- పలమనేరు : మనుషులు ఎప్పుడూ మనుషుల పట్ల స్వచ్ఛమైన మాతృ ప్రేమతో స్పందించాలని, ఓటమి ఎప్పుడూ తాత్కాలికమని, నమ్మడం ద్వారా గెలుస్తారని ప్రముఖ కవి, రచయిత, హైదరాబాద్ యోగాలయా మాస్టర్ విశ్వర్షి వాసిలి వసంత కుమార్ అన్నారు.పలమనేరు ప్రభుత్వ గ్రంథాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన రచయితల ఇష్టా గోష్టి కార్యక్రమంలో ఆయన సాహిత్యం సామాజికం అనే అంశం పైన ప్రసంగించారు. సమాజంలో మానవ సంబంధాలను పెంపొందించుకోవడానికి, రేపటి తరానికి మంచి పౌరులను అందించడానికి కళలు సాహిత్యం ఎంతగానో ఉపకరిస్తాయని, విద్యార్థి దశ నుండే పిల్లలకు మనిషి పట్ల ప్రేమ,గౌరవం, బాధ్యత కలిగించే విధంగా మంచి నడవడికను నేర్పించేందుకు పిల్లల్లో సృజనను ప్రోత్సహించి మంచి పుస్తకాల పట్ల వారికి ఆసక్తిని కలగజేయాలని రచయితలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలమనేరు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్ .మాధవ్, గ్రంథాలయాధికారి హేమ కుమార్, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, ఆర్టీసి జి. శ్రీనివాస, సాహిత్య నిధి పత్రిక సంపాదకులు సయ్యద్ మొహియుద్దీన్, దోర్నాధుల సిద్ధార్థ, చంద్రశేఖరయ్య, రసజ్ఞుల సమాఖ్య అధ్యక్షులు శ్రీపురం సీతారామయ్య, కట్టమంచి కృష్ణవేణి, రైతు నాయకులు ఉమాపతి పాల్గొన్నారు.

కాస్త నీడ ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం లోపల కరెంట్ బిల్లులు కట్టడానికి వచ్చిన ప్రజలు నీడ లేక ఇబ్బందులు పడుతున్నారు. ఎంత సమయం పట్టినా మండుటెండలోనే బిల్లులు కట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. అసలే వేసవి కాలం ఆపై కార్యాలయం వద్ద సౌకర్యాల లేమి. కనీసం రేకుల షెడ్, కుర్చీలు కూడా లేవు. దీంతో ప్రజలు ఆ ఎండలోనే నిలబడి ఎంత సమయం పట్టినా బిల్లులు కట్టాల్సిన పరిస్థితి. ఈ దృశ్యం మంగళవారం కనిపించింది. దీంతో ఎండలో విద్యుత్ వినియోగదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. అధికారులు చొరవ చూపి విద్యుత్ బిల్లు కట్టే కౌంటర్ వద్దఈరేకుల షెడ్డు, కూర్చోవడానికి కుర్చీలు ఏర్పాటు చేయాలని పలువుల ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర- వెంకటగిరి : అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన వెంకటగిరి నియోజకవర్గంలోని పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 6 మందికి 4 లక్షల 80 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కులు) పంపిణీ చేశారు.

రోగులకు మెరుగైన వైద్యం కోసం

సిటీ డయాగ్నోస్టిక్ సెంటర్ పై సమీక్ష

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి కలెక్టరేట్ లోని మిని సమావేశ మందిరం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండ్యన్, తిరుపతి కలెక్టర్ డాక్టర్. ఎస్. వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో ఎస్విఆర్ఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలో ప్రారంభింప పోవుచున్న సిటి డయాగ్నోస్టిక్ సెంటర్ గురించి సమీక్ష నిర్వహించారు. దీనికి సంబంధించి ఎస్వి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, రవి ప్రభు, ఎస్విఆర్ఆర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రాధా, డీఎంహెచ్ఓ డా. బాలకృష్ణ నాయక్, వైస్ ప్రిన్సిపల్స్, బయోకెమిస్ట్రీ, పెథాలజీ, మైక్రోబయాలజీ, ఏపీఎంఎస్ఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ 136 రక్త, మూత్ర, ఇతర ముఖ్యమైన పరీక్షలు పేద ప్రజలకు ఈ సెంటర్ ద్వారా అందజేయాలని సూచించారు. తిరుపతి పరిసర ప్రాంతాల్లో వున్న సుమారు 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి వచ్చే రోగులకు సంబంధించిన పరీక్షలు అన్నీ కూడా ఈ సెంటర్ నందు చేసేందుకు అవసరమైన ప్రయత్నాలు చేయాలని ఆదేశించారు. నమూనాలను సేకరించి తరలించేందుకు కావలసిన సదుపా యములు, రిపోర్టులు కూడా తిరిగి రోగులకు అందే విధంగా తయా రు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు.

వాహనాల పార్కింగ్ నిషేధం

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు జ్యుడీషియల్ కోర్టు ప్రాంగణంలో వాహనాల పార్కింగ్ను నిషేధం విధిస్తున్నట్లు స్థానిక ఎస్సై రామస్వామి చెప్పారు.కోర్టు ముందు భాగంలో ఎవరు కూడా వాహనాల పార్కింగ్కు అనుమతి లేదన్నారు. శ్రీసిటీ కంపెనీ పనులకు వెళ్లే కార్మికులు కోర్టుకు ముందు భాగంలో వాహనాలను పార్కింగ్ చేసి వెళ్తున్నారన్నారు. దీంతోపాటు ఇతరులను కూడా కొందరు వారి ద్విచక్ర వాహనాలు,నాలుగు చక్రా లకు సంబంధించి కారు వంటివి ఇక్కడ పార్క్ చేయడం వల్ల కోర్టు కార్యకలాపాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు.ఈ నేపథ్యంలో సిఐ మురళి నాయుడు ఆదేశాల మేరకు ఎస్సై రామస్వామి పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది మంగళవారం కోర్టుకు ముందు భాగంలో భారీ గేట్లు ఏర్పాటు చేశారు. ఎవరైనా సరే ఇక్కడ వాహనాలు పార్కింగ్ చేస్తే చట్టపరకారం చర్యలు తీసుకొని కేసు కూడా నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్ఐ రామస్వామి చెప్పారు.

భూమి పూజా కార్యక్రమంలో గువ్వల రమేష్ రెడ్డి

విశాలాంధ్ర- చౌడేపల్లి : చౌడేపల్లి మండలం దొరబావి తోట సామీపాన సిదిలావస్థ స్థితిలో వున్న పురాతన కోనేరు పునరుద్ధరణ పక్రియలో భాగంగా ఉపాది హామీ పథకం ద్వార పునరుద్దరించదలచి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) లీలా మాధురి చిన్న రెడ్డెమ్మ రమేష్ రెడ్డి మాట్లాడుతున్నారు. పురాతన ఆలయాలు, కోనేరులను కాపాడటం మన భాద్యతగా స్వీకరించాలని ఇలాంటి పురాతణ కట్టడాలను తిరిగి పునరుద్దరించే ప్రక్రియా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో మండల నాయ కులు చంద్రమౌళి , బాలి రెడ్డి, కుమార్ రెడ్డి, పవన్ , ప్రభుత్వ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

చేతి బోర్లకు మరమ్మతులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్య తీర్చాలనే ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం పురపాలక సిబ్బంది పలుచోట్ల చేతి బోర్లకు మరమ్మతులు చేశారు. పురపాలకసంఘం 32వ వార్డు పరిధిలో గల దర్గామిట్ట, బాలుర ఉన్నత పాఠశాల ఆపోజిట్ బస్టాండు, బాలాజీ లైన్ ప్రాంతాల్లో నాలుగు బోర్లకు మరమ్మత్తులు చేశారు. ఇందుకు స్థానిక ప్రజలు ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 32 వ వార్డు టీడీపీ ఇంచార్జ్ పోలూరు శ్రీనివాసులురెడ్డి, పాలపర్తి యశ్వంత్, ముని రాజా యాదవ్, షేక్ షాబుద్దీన్, లోకేష్ ఆచారి పాల్గొన్నారు.

ఘనంగా కోయిల్ ఆల్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర - కార్వేటినగరం కార్వేటినగరంలోనే శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఘనంగా కోయిల్ ఆల్వార్ తిరుమంజనం టిటిడి అర్చకులుచే ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుండి ఏడవ తేది వరకు జరుగుతుందని ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలియజేశారు. భక్తులు విచ్చేసి బ్రహ్మోత్సవాల్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

ఆవార్డు గెలుచుకున్న పుత్తూరు రచయిత

విశాలాంధ్ర - పుత్తూరు : ఏలూరులో ఈనెల 10వ తేదీ నుంచి రెండు రోజుల పాటు జరిగిన ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల్లో పాల్గొన్న పుత్తూరుకు చెందిన ప్రముఖ రచయిత ఏ.రుద్రమోహన్ తెలుగు భాషా సేవా సమితి పురస్కారంతో పాటు కవిరత్న అవార్డును గెలుచుకొన్నారు. సాహితీ సంబరాల్లో రుద్రమోహన్ రచించిన అమ్మ వచన కవితను ఆలపించి సాహితీ ప్రియులను అలరించారు. అలాగే ఆయన రచించిన పలు కథా రచనలు, కవితలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. సంస్థ సీఈఓ కె. ప్రతాప్, జాతీయ కార్యదర్శి ఈశ్వరి, కన్వీనర్ కె.రమాపతులు చేతుల మీదుగా రుద్రమోహన్ ను దుశ్శాలువతో ఘనంగా సత్కరించి ప్రశంసాపత్రంతో పాటు అవార్డును అందజేశారు. కార్యక్రమంలో కవిసార్వభౌమ శ్రీనాథ మహాకవి ముని మనవడు శ్రీనివాసరావు, ప్రముఖ సాహితీవేత్తలు, పలువురు కళాకారులు పాల్గొన్నారు.

ఏపీ, తెలంగాణ నేతల సిఫార్సు లేఖల

పునరుద్ధరణకు తాత్కాలిక నిర్ణయం: టిటిడి

విశాలాంధ్ర -తిరుపతి : తిరుమల శ్రీవారి దర్శనార్థం ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల సిఫార్సు లేఖల పునరుద్ధరణకు మాత్రమే తాత్కాలికంగా టిటిడి నిర్ణయం తీసుకుంది. ఈ నెల 15వ తేదీ నుండి సదరు నేతల సిఫార్సు లేఖలను మాత్రమే టిటిడి అనుమతించనుంది. అయితే మిగిలిన వారి సిఫార్సు లేఖల పై అంతకు ముందు తీసుకున్న నిర్ణయం కొనసాగుతుంది . నియమావళి ప్రకారం అనుమతి పొందిన భక్తులకు ఈ నెల 16వ తేదీ నుండి శ్రీవారి దర్శనం కల్పించనున్నారు.

గుడిపాల హైవే పై సర్వీస్ రోడ్డు లేకపోవడం వల్ల

ప్రాణాలపై ముప్పు - అధికారులు నిర్లక్ష్యం

విశాలాంధ్ర- గుడిపాల: చిత్తూరు జిల్లాలో గుడిపాల మండలానికి నడిబొడ్డున వెళ్లే జాతీయ రహదారి ప్రజల ప్రాణాలను బలితీస్తోంది. సర్వీస్ రోడ్డు లేకపోవడం, లేదా ఉన్నదాన్ని ఆక్రమించుకోవడం వల్ల ఈ రహదారి ప్రమాదాలకు అడ్డాగా మారింది, నెలకు రెండు నుంచి మూడు వరకు ప్రాణనష్టాలు సంభవిస్తున్నా తరచూ ప్రమాదాలు గురవుతున్నా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం మాత్రం కొనసాగుతూనే ఉంది. ప్రాంత ప్రజలు పదే పదే విజ్ఞప్తులు చేసినా, అధికారుల నుంచి స్పందన లేదని వాపోతున్నారు. వాహనదారులు, పాదచారులు గమ్యం చేరే సమయంలో అసౌకర్యం అనుభవించడమే కాక, ప్రాణాపాయం పాలవుతున్నారు. తక్షణమే సర్వీస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అన్నమయ్య సామాజిక కవి : ఆచార్య కె.సర్వోత్తమరావు

విశాలాంధ్ర -తిరుపతి : అన్నమయ్య సాహిత్యం విలక్షణమైందని, వారిని సామాజిక కవిగా, ఆలయకవిగా, అనుభూతి కవిగా పేర్కొనవచ్చని ఎస్వీయూ విశ్రాంతాచార్యులు ఆచార్య కె.సర్వోత్తమరావు అన్నారు. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో జరుగుతున్న శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 617వ జయంతి కార్యక్రమాలు మంగళవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాహితీ సదస్సుకు ఆచార్య సర్వోత్తమరావు అధ్యక్షత వహించారు . ఆయన "అన్నమయ్య పదాలలో గ్రామీణ చిత్రణ" అనే అంశంపై ప్రసంగిస్తూ, అన్నమయ్య తన సంకీర్తనల్లో గ్రామీణ జీవితంలోని మాధుర్యాన్ని, జానపదాలను, గ్రామాల్లోని సామెతలను, నానుడులను పొందుపరిచారని తెలియజేశారు. సమాజ వికాసానికి అన్నమయ్య కీర్తనలు ఎంతో ఉపకరిస్తాయని చెప్పారు. తెలుగు కవులు ఎందరో అన్నమయ్య సాహిత్యం నుంచి స్ఫూర్తి పొందారన్నారు. తెలుగు, తమిళ, కన్నడ భాషా సాహిత్యాల్లో తగిన పరిజ్ఞానం కలిగి వైష్ణవ సంప్రదాయాలు తెలిస్తే గాని అన్నమయ్య సాహిత్యం అవగతం కాదన్నారు. అన్నమయ్య వంశీయులు శ్రీ హరిహరాయణాచార్యులు "శ్రీవారి ఆలయం అన్నమయ్య సేవా కంకర్యాలు" అనే అంశంపై ప్రసంగిస్తూ, బాల్యం నుంచి శ్రీవారి పట్ల భక్తిని వెల్లడించిన భక్తుడు అన్నమయ్య అన్నారు. నేటికీ శ్రీవారి ఆలయంలో కల్యాణోత్సవం తదితర సేవలను అన్నమయ్య ప్రవేశపెట్టారని చెప్పారు. దైవానికి తప్ప మరెవ్వరికీ తలవంచని ధైర్యం అన్నమయ్య సొంతమని, అన్నమయ్య వ్యక్తిత్వంలోని వివిధ ఉత్తమ కోణాలను వివరించారు. తిరుపతికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు డాక్టర్ బత్తెల శ్రీరాములు "అన్నమయ్య సంకీర్తనలు వైష్ణవాచార్యులు" అనే అంశంపై ప్రసంగించారు . అన్నమాచార్యులు మోక్ష సాధన సామగ్రిలో భక్తిని ఉత్తమోత్తమంగా భావించారని తెలిపారు. భక్తిని, శరణాగతిని ఆలంబనగా చేసుకుని ఆధ్యాత్మికంగా పురోగమించడమే కాకుండా, తమ ఆధ్యాత్మిక కీర్తనలతో లోకానికి తరుణోపాయం చాటి చెప్పారని అన్నారు. నవవిధ భక్తిమార్గాలు, గీతాచార్యుని ఉపదేశాలను ప్రమాణంగా చేసుకుని ఆధ్యాత్మిక యానం సాగించారని వివరించారు. సాయంత్రం 6 గంటల నుండి అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు బుల్లెమ్మ బృందం గాత్ర సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తిరుపతికి చెందిన పురుషోత్తం బృందం హరికథ గానం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ మేడసాని మోహన్, ప్రోగ్రాం అసిస్టెంట్ లత,ఇతర అధికారులు, విశేష సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

కిశోరి వికాసంపై అవగాహన

విశాలాంధ్ర-వెదురుకుప్పం: కిశోరి వికాసం పై వేసవి ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని మంగళ ావారం ఐసీడీఎస్ సూపర్వైజర్ శకుంతల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా పచ్చికాపల్లం గ్రామ సచివాలయం పరిధిలో బొమ్మన్ దొడ్డ అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ..బాలల హక్కుల రక్షణ, ఫోక్సో,బల్యవివాహం, ప్రాథమిక హక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి, అంగన్వాడి కార్యకర్తలు, కిశోరి బాలికలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాల్లో 100శాతం విజయం

విశాలాంధ్ర- పెద్దపంజాణి :2024-25 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంగా పదవ తరగతి సీబీఎస్ఈ పరీక్షల్లో పాల్గొన్న మదర్ థెరీసా సీబీఎస్ఈ పాఠశాల, లింగాపురం వందకు వంద శాతం అద్భుత విజయం సాధించింది. ఈ చారిత్రక విజయంతో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఆనందభరితులయ్యారు. ప్రత్యేక విజేతలు ఎం. తనుజ మొదటి స్థానం (92.6%) ఎస్. చరిష్మా భాను ద్వితీయ స్థానం (88.8%) వి. తేజల్ తృతీయ స్థానం (88.8%) పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ రవీంద్ర బాబుగారు ఈ విజయాన్ని గురించి మాట్లాడుతూ మా పాఠశాల తొలి సంవత్సరంలోనే అద్భుతమైన ఫలితాలు సాధించడం గర్వకారణం. అన్ని ర్యాంకులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు శ్రమించిన ఉపాధ్యాయు లందరికి హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు. ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయుల బృందం ఈ విజయానికి విద్యార్థులను అభినందించారు. పాఠశాల యొక్క నాణ్యమైన విద్యా ప్రమాణాలు, శ్రద్ధాళువులైన ఉపాధ్యాయుల మార్గదర్శనం మరియు విద్యార్థుల కఠినోపాసనే ఈ విజయానికి రహస్యం అని పేర్కొన్నారు.

మున్సిపల్ కమిషనరర్‌కు పదోన్నతి

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వర్తిస్తున్న షేక్ ఫజులుల్ల కు ప్రమోషన్ వచ్చింది ఇప్పటివరకు గ్రేడ్ - 2 కమిషనర్‌గా ఉన్న ఆయనకు తాజాగా గ్రేడ్ - 1 కమిషనర్ గా ప్రమోషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది రాష్ట్రంలో 11 మంది కమిషనర్లకు ప్రమోషన్లు రాగా తిరుపతి జిల్లా నుండి షేక్ ఫజులుల్లా ఒక్కరుకు మాత్రమే పదోన్నతి దక్కింది.

మారెమ్మ అంబుల్కు, పొంగళ్లతో మొక్కులు

విశాలాంధ్ర-రేణిగుంట: మండలంలోని గ్రామాలలో మంగళవారం తిరుపతి గంగమ్మ జాతర పురస్కరించుకొని ఉదయం ఎలమండ్యం ఎస్సీ కాలనీ గ్రామాల్లో మారెమ్మకు అభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు చేసిన అంబిలను అమ్మ వారి ముందు పెట్టి తర్వాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అందులో భాగంగా ఊరి పొలిమేర్లలో పొంగులు పెట్టి అమ్మవారిని అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతి ఏడాది తిరుపతి గంగమ్మ జాతరను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. అదే రోజున మా గ్రామంలోమారెమ్మ అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమ్మ మారెమ్మ చల్లని దీవెనలతో మంచి వర్షాలు పడి పాడిపంటలతో పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సుభిక్షంగా ఉండాలని గంగమ్మను, మారెమ్మను ప్రార్థించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

బకాసుర వధ



విశాలాంధ్ర-పూతలపట్టు: తవణంపల్లి మండలం నల్ల చెట్టు పల్లి పంచాయతీ నరసింహా నా పల్లె గ్రామం లో మహాభారత మహోత్సవం ఈనెల నాలుగవ తేదీ నుండి 21వ తేదీ వరకు జరుగును .మహాభారత యజ్ఞంలో భాగంగా ప్రతిరోజు పగులు హరికథ శివకుమారి ఆర్టిస్ట్ రేడియో టీవీ కథ నాయకురాలు తిరుపతి వారిచే రాత్రి నాటకము శ్రీ వెంకటేశ్వర కథనాటి మండలి పీలేరు వారిచే నాటకంలో ప్రతిరోజు రాత్రి 9 గంటల నుండి జరుగుతుంది .ఇందులో భాగంగా ఈరోజు బక్కాసుర్ బండి కుంభం నల్లచెట్టుపల్లి పంచాయితీ గ్రామాల్లో పురవీరులకుండా బండిపై భక్కాసురుడు ఊరేగింపు జరిగినది .రాత్రికినాటకము కూడా బక్క సూరవదనాటకము జరుగుతుంది . ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామస్తులు కార్యనిర్వాహకులు గ్రామస్తులు పాల్గొంటారు.

తిరుపతిలో హోమ్ సర్వీసెస్ యాప్ ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి: నగర ప్రజలకు తక్కువ ధరతో హోం సర్వీసెస్ సేవలు అందించడానికి స్నిక్కర్ యాప్ ను ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు చైతన్య తెలిపారు తిరుపతి ప్రెస్క్లబ్లో సోమవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ యాప్ ను డౌన్ చేసుకున్నవారికి ఇంటికి సంబంధించిన అన్ని సేవలను అందుబాటులోకి వస్తాయని ఈ సౌకర్యాన్ని తిరుపతి నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇందులో ఇందులో ప్రధానంగా హోమ్ క్లీనింగ్, టాయిలెట్ క్లీనింగ్, ఏసీ రిపేర్ అండ్ క్లీనింగ్, ఎలక్ట్రికల్ అండ్ పంబ్లింగ్ సర్వీసులు, కార్ వాష్ అండ్ డీటెయిల్స్ సర్వీసులను ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చిందని ఆయన తెలిపారు. 7799466684 నెంబర్ కు కాల్ చేసిన మిస్ట్ కాల్ ఇచ్చిన వినువుం టేనే మీకు సర్వీస్ అందుబాటులోకి వస్తుందన్నారు. వినియోగదారులకు తక్కువ ధరతో సర్వీసులను అందజేయాలని సదుద్దేశంతోనే ఈ యాప్ ను ప్రారంభిస్తున్నామన్నారు. ఇంకా వంట చేయడం క్లీనింగ్ ఇంటి పనులు మొత్తం గంటకు ధర నిర్ణయించి సర్వీస్ కేయున్నామన్నారు మరింత సమాచారం కోసం డబ్ల్యు డబ్ల్యు డాట్ స్నిక్కర్ డాట్ కం వెబ్సైట్ ద్వారా పొందువచ్చునన్నారు గూగుల్ ప్లే, యాప్ స్టోర్ ద్వారా స్నిక్కర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పలమనేరు : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 20 తేదీన చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు. అందులో భాగంగా పట్టణంలోని యుటీఎఫ్ కార్యాలయం నందు కార్మిక సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... లేబర్ కోడ్స్ రద్దుచేసి కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20న దేశవ్యాప్తంగా జరుగు సమ్మె ను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి వి ఆర్ జ్యోతి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు గిరిధర్ గుప్తా, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ్ బాబు ఐ ఎఫ్ టి యు పట్టణ కార్యదర్శి యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా గంగ జాతర

విశాలాంధ్ర- గంగాధర నెల్లూరు: మండల వ్యాప్తంగా గంగ జాతర వేడుకలు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో మంగళవారం ప్రజలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని గంగమ్మ ఆలయంలో నిర్వాహకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీ కుమార్, గ్రామస్తుల ఆధ్వర్యంలో గంగమ్మ ప్రతిమ ను ఆవిష్కరించి అంబళు పొంగళ్లతో నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి అలంకరణలో ప్రత్యేక వేషధారణలో పంబల వాయిద్యాలతో ప్రదర్శన కార్యక్రమం భక్తులను అలరించింది. అనంతరం మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, మాజీ గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ స్టేట్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఏకాంబరం, వైసీపీ నాయకులు పెద్దిరెడ్డి, పట్టాభిరెడ్డి, రఘునాథరెడ్డి, మదన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

16న పుత్తూరు డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర పుత్తూరు :రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్, సీడాప్, డిఆర్డిఎ సంయుక్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో ఈనెల 16వ తేదీ శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి తెలిపారు. ఈ జాబ్ మేళాలో 1 ఎం 1బి, 15 బహుళ జాతీయ సంస్థలు పాల్గొన్నాయని, వీటికి ఎస్ఎస్సి, ఐటిఐ, ఇంటర్మీడియట్, ఫార్మసీ, డిగ్రీ, బీటెక్ చదివిన వాళ్లు అర్హులన్నారు.వయసు 18 సంవత్సరాల నుండి 30 లోపు ఉన్నవారు మాత్రమే అర్హులన్నారు. మరిన్ని వివరాల కోసం ఎస్ రసూల్ 6300954441, కిషోర్ 6304330520 నంబర్‌కు సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఎంపీడీఓకి సి.మల్లవరం గ్రామస్థుల ఫిర్యాదు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం సి.మల్లవరం గ్రామానికి చెందిన పాకాల చరణ్ కుమార్ ఉపాధి హామీ పథకం కింద పనులు లభించక పోవడంపై మంగళవారం ఎంపీడీఓ కి కె.రామచంద్రకు ఫిర్యాదు చేశారు.గత 20 రోజులుగా ఉపాధి పనులకు హాజరవుతున్న తనకు తెలుగుదేశం పార్టీ కార్యకర్త అనే కారణంతో ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు.ఫీల్డ్ అసిస్టెంట్ కె. గోపి ఉద్దేశపూర్వకంగా "పని లేదు,ఫోటో రాలేదు" అంటూ తప్పించుకుంటున్నారని తెలిపారు. చెరువు పనులకు వెళ్లినప్పుడు పెరుమాళ్ళపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ కూడా అడ్డుపడుతున్నారని చెప్పారు.తనకు,సి.మల్లవరం పంచాయితీ గాంధీ నగర్ వాసులకు ఉపాధి పనులు కల్పించాలని ఎంపిడిఓ కె.రామచంద్రను విజ్ఞప్తి చేశారు.

ఈశ్వర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

పంచాయతీ ఆస్తులను తుడాకు ఎలా ఇస్తారు..?

చెవిరెడ్డి గురించి మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడండి

టీడీపీ మండల అధ్యక్షునిపై తుమ్మలగుంట మహిళల ఆగ్రహం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :'అయ్యా..ఈశ్వర్ రెడ్డి నువ్వు ఎవరో మాకు తెలియదు.. నీకు తుమ్మలగుంట గ్రామానికి ఏలాంటి సంబంధం లేదు.. తుమ్మలగుంట వాసులు గురించి మాట్లాడటానికి నువ్వు ఎవరు..? మా గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకో.. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడండి..తుడా ఏమైనా చెవిరెడ్డిఅబ్బ జాగీరా అంటున్నావు..పెరుమాళ్ళపల్లి ఏమైనా మీ అబ్బ జాగీరా..? అక్కడ చెరువు కింద ఐదు ఎకరాల భూమి కొట్టేసిన నువ్వు కూడా నీతులు చెబుతున్నావా..? సిగ్గుగా ఉంది' అంటూ తుమ్మలగుంట గ్రామానికి చెందిన మహిళలు తిరుపతి రూరల్ టీడీపీ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డిపై ఫైర్ అయ్యారుతిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలోని రచ్చబండ వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తుమ్మల గుంట గ్రామానికి చెందిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జడ్పీటీసీగా, ఎమ్మెల్యేగా, తుడా ఛైర్మన్‌గా తన గ్రామానికి ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేశారన్నారు.అభివృద్ధి పనులు చేసిన స్థలం తుమ్మలగుంట గ్రామానికి చెందినది,అప్పుడు దానిపై హక్కు పంచాయతీకి కాకుండా వేరెవ్వరికో ఇస్తామంటే ఎలా ఒప్పుకుంటామని స్పష్టం చేశారు.అలాగైతే తుడా తరపున గ్రామాల్లో నిర్మించిన ధ్యాన మందిరాలు,సమావేశ మందిరాలు,జిమ్ సెంటర్లు వంటి అభివృద్ధి పనులు అన్నింటినీ ఆయా పంచాయతీల నుంచి తుడాకు అప్పగించండి అప్పుడు ఆలోచిస్తాం తుమ్మలగుంటలో జరిగిన అభివృద్ధి పనులను తుడాకు ఇవ్వాలా ?

వద్దాఅని అలా కాదని ఎవ్వరు పెడితే వాళ్లు వచ్చి చెవిరెడ్డి చేసిన అభివృద్ధిని చెరిపేస్తాం..లాగేస్తామంటే కుదరదు.ఆడవాళ్లమైన మేమంతా జైళ్లకు వెళ్లడానికైనా సిద్ధమే కానీ మా గ్రామంలో జరిగిన అభివృద్ధిని ఒక మంచి కూడా కదలనీయమని ఆవేశంగా మాట్లాడారు. కేవీఎస్ పార్కు అందరిదీ..తుమ్మలగుంట గ్రామంలో ఏర్పాటు చేసిన కేవీఎస్ పార్క్ చెవిరెడ్డి ఒక్కరే నెత్తిన పెట్టుకుని పోవడం లేదు.అది అందరిదీ.. మీ ఊరు పెరుమాళ్లపల్లి వాసులు కూడా ఇక్కడ రోజు వాకింగ్ చేస్తున్నారు. మీకు చేతనైతే ఏదో ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని ఇంత కంటే బాగా అభివృద్ధి చేసి చూపండి అంతేగానీ ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయవద్దని ఘాటుగా హెచ్చరించారు.తుడా నిధులతో ప్రతి గ్రామాన్ని తన సొంత గ్రామంగానే భావించి అభివృద్ధి చేశారన్నారు.దేశంలోనే అగ్రగామిగా ఓ గ్రామం అభివృద్ధి చెందితే దానిని అభినందించాల్సింది పోయి పాడు చేస్తామంటే సహించేది లేదన్నారు.మా గ్రామం జోలికి వస్తే ఎవ్వరికైనా ఎదిరిస్తామని,వారి ఇళ్ళకు వెళ్ళి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.మాపై ఎన్ని కేసులు పెట్టుకున్నా భయపడేది లేదని,ఖచ్చితంగా తమ గ్రామం అభివృద్ధి జోలికి వస్తే తుమ్మలగుంట నుంచి ఏ ఒక్కరు బయటకు వెళ్ళరని మహిళలు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో తుమ్మలగుంట మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కొత్తకోట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి కలెక్టర్ చొరవ

విశాలాంధ్ర-పూతలపట్టు):ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించాడు. మంగళవారం పూతలపట్టు మండలంలోని టీ కొత్తకోట ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని పరిశీలించారు .జాతీయ రహదారిలో ఈ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నాడు .తిరుపతి చంద్రగిరి చిత్తూరు ఆసుపత్రిలో ట్రామ సెంటర్లో ఉన్నాయి. అదే తరహాలో

పి.కొత్తకోట కూడా ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రికి కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించాడు .నిరంతరం విద్యుత్ సరఫరా ఉండే విధంగా సపరేట్ ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేయాలని ఏఈ నరసింహులు ఆదేశించాడు. ఆసుపత్రిలో ప్రజలు అందిస్తున్న వైద్య సేవలు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రతి గదిని కలెక్టర్ పరిశీలించారు. ఈసీజీ ప్రజలు అందించే మందులను పరిశీలించాడు. ఆసుపత్రికి హైవే ప్రక్కన మూడున్నర ఎకరాల భూమి ఉందని ప్రజలు తెలపడంతో ఆ భూమిని కూడా కలెక్టర్ పరిశీలించాడు. కొత్తకోట ఆసుపత్రి అభివృద్ధికి అన్ని సహాయ సహకారాలు అందిస్తానని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు వైద్య ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తో పాటు పూతలపట్టు తాసిల్దార్ రమేష్ బాబు ,మెడికల్ ఆఫీసర్ కోమల, వైద్యులు కుమార్ రాజా ,శ్రావణ నాయక్, సమీర్ ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై పర్యవేక్షణ



విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్ : విజయవాడ నుంచి ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, స్పే షల్ చీఫ్ సెక్రటరి కృష్ణ బాబు, తిరుపతి నుండి కమీషనర్ వీర పాండియన్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల రీజనల్ డైరక్టర్స్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, డిసిహెచ్ఎస్‌లతో వర్చువల్ సమీక్షా సమావేశం జరి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగే అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై పర్యవేక్షణ జరపాలన్నారు. అలాగే ప్రజలకు నివారణకు మెరుగైన చికిత్స సేవలు సమగ్రంగా అందేట్లు చర్యలు తీసుకోవా లన్నారు. పిహెచ్సి లలో ప్రసవాలు పెంచాలని అలాగే ఎన్సిడి సిడి సర్వే వేగవం తం చేయాలని ఆదేశించారు. మాతా శిశు మరణాలను నివారించేందుకు కృషి చేయాలని అన్నారు. ఉద్యోగులు అందరూ కూడా ఎఫ్ఆర్ఎస్ విధిగా పాటించాలని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలుంటాయని తెలిపారు. జిల్లా లోని ఇతర కార్యక్రమాలు అధికారులు (డిఎల్ఎటిఓ, డిఐఓ, తదితరులు) అందరికి కూడా సూచనలు ఇస్తూ కార్యక్రమాలు అన్ని కూడా తీవ్రస్థాయిలో జరిగేట్లు చూడాలన్నారు. ఇతర శాఖల తో సమన్వయంగా చేసుకుంటూ కార్యక్రమాలు సక్రమంగా జరిగేట్లు చూడాలని ఆదేశించారు.

కెఈసిలో ఐఓటీ, మిషన్ లెర్నింగ్, ఏఐపై వారం రోజుల ఎఫ్‌డిపి వాలిడిక్టరీ

విశాలాంధ్ర -కుప్పం : కుప్పం ఇంజినీరింగ్ కళాశాల, కర్నూల్ కు చెందిన ఆసినార్ టెక్నాలజీస్ సంయుక్తంగా నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్ డి పి) "ఇంటర్నెట్ అఫ్ థింగ్స్ విత్ మెషిన్ లెర్నింగ్

అండ్ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ "వాలిడిక్టరీ కార్యక్రమం కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిసిఎన్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ వ్యవస్థాపకుడు,ఛైర్మన్ బి.సి.నాగరాజ్ హాజరై ప్రసంగిస్తూ, ఈ రకమైన శిక్షణా కార్యక్రమాలు అధ్యాపకుల దృష్టిని పరిశోధన మరియు నూతన ఆవిష్కరణల వైపు మళ్లిస్తాయి. భవిష్యత్ ప్రొఫెషనల్స్‌కి మార్గ నిర్దేశం చేయడంలో అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకం అని పేర్కొన్నారు. అనంతరం ఆయన పాల్గొన్న అధ్యాపకులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు, రిషోర్స్ పర్సెన్ కు అభినందన పత్రాలు అందజేశారు.కళాశాల వైస్ ఛైర్మన్ డా. ఎన్. సుని రాజ్ మాట్లాడుతూ, "ఐఓటీ, మిషన్ లెర్నింగ్, ఏఐపై టెక్నాలజీలు నేటి విద్యా విధానానికి మార్గదర్శక శక్తులు. ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకులు పరిశ్రమల అవసరాలను అర్థం చేసుకుని, విద్యార్థులకు వాస్తవ ప్రపంచ పరిజ్ఞానాన్ని అందించగలుగుతారన్నారు. ప్రిన్సిపల్ డా. ఎస్. సుధాకర్ బాబు తన ప్రసంగంలో, "అధ్యాపకులు నిరంతరం సాంకేతిక పరిజ్ఞానం నూర్పు చేసుకోవడమే కళాశాల విద్యా ప్రమాణాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లగలదు. ఈ ఎఫ్ డి పి ద్వారా అందరికీ ప్రేరణ కలిగిందని అనిపిస్తుందని తెలిపారు. ఆర్ అండ్ డి డైరెక్టర్,ఈసీఈ హెచ్ఓడీ డా. జి.ఎన్. కోదండరామయ్య మాట్లాడుతూ ప్రపంచం త్వరితంగా డిజిటలైజేషన్ వైపు దూసుకెళుతోంది. అలాంటి సమయంలో పరిశోధనలకూ, ఫ్యాకల్టీ అభివృద్ధికీ ప్రాధాన్యం మరింత పెరుగుతోంది. ఈఎఫ్‌డిపి విశిష్టంగా నిలిచింది అని చెప్పారు. కార్యక్రమ కన్వీనర్ డా. కె.రాసదురై ఓటు ఆఫ్ థ్యాంక్స్ తెలుపుతూ, "ఈఎఫ్‌డిపి విజయవంతంగా జరగడానికి సహకరించిన మేనేజ్‌మెంట్, అధ్యాపక బృందం, రిసోర్స్ పర్సన్స్‌కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల హెచ్ఓడీలు, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమం ద్వారా పాల్గొన్నవారు సాంకేతిక విజ్ఞానంలో స్ఫూర్తినిచ్చే అనుభవాన్ని పొందినట్టు అభిప్రాయపడ్డారు.

ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు రెండో పట్టణ పరిధిలోని టిడ్కోగృహాలలో మంగళవారం ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. రూరల్ పోలీసుల కథనం మేరకు స్థానిక గాంధీనగర్ సమీపంలోని టిడ్కో గృహాలలో సుబ్బారావు(43) అనే

వ్యక్తి నివాసం ఉంటు న్నాడు. నెల్లూరులోని కరెంట్ ఆఫీస్ లో సబార్డినేట్ గా విధులు నిర్వహిస్తుంటాడు. కుటుంబకలహాల నేపథ్యంలో మనస్థాపానికి గురైన సుబ్బారావు ఇంట్లో కుటుంబసభ్యులు లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనిని గమనించిన కుటుంసభ్యులు రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సుబ్బారావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - చిత్తూరు : ప్రభుత్వ సేవలను సులభతరం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆవిష్కరించారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నకు సంబంధించిన పోస్టర్లనుజిల్లా కలెక్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందుబాటు లోకి వాట్సాప్ నంబర్ 95523 00009ను కేటాయించారనితెలిపారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వీలుగా వాట్సప్ పరిపాలన (వాట్సాప్ గవర్నెన్స్) ప్రారంభమైందనన్నారు. ప్రభుత్వ వాట్సాప్ నెంబర్ 9552300009 మనమిత్ర పేరుతో సేవ్ చేసుకొని ఆ నెంబర్ కి హాయ్ అని సందేశం పంపడం ద్వారా ప్రభుత్వ సేవలను ఎంపిక చేసుకోవచ్చునని తెలిపారు. వాట్సాప్ గార్డెన్స్ లోని చాట్ బాట్ ఈ- ధ్రువీకరణ పత్రాలు,రసీదులు, లేదా అట్నాలెడ్జ్మెంట్ ను రూపొందించి అందజేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డిఎల్‌డిఓరవి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ ముందస్తు గంగమ్మ జాతర శుభాకాంక్షలు

జాతరకు పటిష్టమైన చర్యలు, సౌకర్యాల ఏర్పాటు

అమ్మవారి చల్లని దీవెనలు అందరిపై ఉండాలి: ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరులో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీ తిరుపతి గంగమ్మ జాతరకు సంబంధించి ముందస్తు శుభాకాంక్షలను స్థానిక శాసనసభ్యులు అమరనాథరెడ్డి తెలియజేశారు. పట్టణంలోని తన కార్యాలయంలో మంగళవారం స్థానిక టిడిపి నేతలుతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పలమనేరు గంగమ్మ జాతరకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ మరియు దేవాధాయశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లను చేస్తోందన్నారు. గతంలో జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా పటిష్టమైన చర్యలతో పాటు జాగ్రత్తలు పాటించడం జరుగుతుందన్నారు. ఈ జాతరకు పలమనేరు పరిసర ప్రాంత ప్రజలు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ఆ తల్లి కృపకు పాత్రులు కావాలని, అదేవిధంగా అమ్మవారి చల్లని చూపులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ శాంతులతో హాయిగా ఉండాలని కోరుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, బ్రహ్మయ్య, నాగరాజు, ఖాజా, ప్రతాప్ రెడ్డి,అమరనాథ రెడ్డి, హరిబాబు తదితరులు ఉన్నారు.

తాతయ్య గుంట గంగమ్మ తల్లికి సారె సమర్పించిన మాజీ మంత్రి ఆర్కే రోజా

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతిలో శ్రీ శ్రీ శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర మహోత్సవంలో మాజీ మంత్రి శ్రీమతి.ఆర్కె రోజా మంగళవారం పాల్గొని. జాతర మహోత్సవంలో భాగంగా ఎనిమిదవ రోజు గంగమ్మ తల్లి అమ్మవారికి సాంప్రదాయబద్దంగా పట్టు వస్త్రాలు సారే సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రోజా తాను పుట్టిపెరిగిన ఊరు.. చిన్నతనం నుంచి ఇప్పటివరకు ఇక్కడ అమ్మవారి గుడికి వస్తుంటానని, ప్రతి సంవత్సరం అమ్మవారి జాతర మహోత్సవంలో అమ్మవారి ఆలయ మహద్వారం నుంచి పసుపు, కుంకుమ, గాజులు, చీర, రవిక పూలమాలలతో కూడిన సారెను నెత్తిన పెట్టుకొని పార్టీ నేతలతో కలిసి ఆయల ప్రదక్షిణ చేసి అమ్మవారికి సారెను సమర్పించారు. అనంతరం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.గంగమ్మ జాతర రోజు న ప్రత్యేక అలంకారము లో శ్రీ శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి అమ్మవారి దర్శనమిచ్చారు.ఆలయ పండితులు దర్శనం అనంతరం వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో ఘనంగా గంగ జాతర వేడుకలు

అమ్మవారి సేవలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో మంగళవారం ఘనంగా జాతర వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యా యి. నగరంలో ని బజారు వీధి, గిరింపేట సంతపేట రంగారెడ్డిపల్లి తదితర ప్రాంతాల్లో మంగళవారం ఉదయం అమ్మవారిని ప్రతిష్టించి సాంప్రదాయబద్ధంగా ఆలయ వంశపార ధర్మకర్తలు తొలి పూజలు నిర్వహించడంతో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. నగరంలోని బజారి వీధిలో ఆలయ ధర్మకర్త మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ లు అమ్మవారికి తొలి పూజ నిర్వహించడంతో జాతరపర్వం పర్వం ప్రారంభమైంది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి పొంగలి అంబలి నైవేద్యంగా సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. అమ్మవారి దర్శనం కోసం ఉదయం నుంచి భక్తులు బారులు తీరా రు. జాతర సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పోలీసులు ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు. జిల్లా ఇన్చార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ , నగర మేయర్ అముదా, చూడా చైర్ పర్సన్ కటారి హేమలత,మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, తదితర నేతలు పాల్గొన్నారు.

జిల్లాలో పిఎండి సాగును చేపట్టాలి

- వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారుకు కలెక్టర్ ఆదేశం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్ : జిల్లాలో పిఎండి (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) సాగును పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పిఎండి (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) సాగుపై వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఎండిఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) విత్తనాల కిట్ ను పరిశీలించారు. పిఎండిఎస్ విత్తన కిట్స్ కు 30 రకాల పంట విత్తనాలు కలిపి తయారు చేస్తారని, ఎకరాకు 10-15 కిలోల విత్తనాలు విత్తు కోవాలనీ రాబోయే ఖరీఫ్ సీజన్ కి 50,000 కిట్లు లక్ష్యంగా చేసుకొని రైతులకు సరఫరా చేయలన్నారు. వరినాట్లు కు ముందు, మామిడి కోతల తరువాత ప్రతి రైతు తప్పని సరిగా విత్తనాలు చల్లుకోవాలని, తద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు.ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ వలన లాభాలు : 365 రోజులు భూమి కప్పబడి ఉంచే నిరంతరాయ సాగు ప్రక్రియకు శ్రీకారం చుడుతుందని, ప్రధాన పంటలకు కావలసిన స్థూల, సూక్ష్మ పోషకాలను అందుబాటులోకి తీసుకువచ్చి మొక్కల వేరు వ్యవస్థ గ్రహించేట్టు చేస్తాయని, పశువులకు పోషక విలువలతో కూడిన పచ్చి మేత, నేల గుల్ల బారి వానపాముల వృద్ధి, నేలలో నీటి నిల్వ సామర్థ్యము, పంటలు సాగు వలన అదనపు ఆదాయం, నేల కొతకి గురికాకుండా, జీవ వైవిధ్యం పెరుగుదల, నేలలో సేంద్రియ కర్బన శాతం పెరగడం, ప్రధాన పంటలో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గింపు, పంటంలో కలుపు, చీడపీడలు, తెగుళ్ళు తట్టుకునే సామర్థ్యం, వాతావరణ వైపరీత్యాలను తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద్ రావు, జిల్లా ఉద్యాన శాఖాధికారి దశరధ రామిరెడ్డి, జిల్లా పథక మేనేజరు ఎ.షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

వాయులింగేశ్వరుని సేవలో హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వెలసిన జ్ఞానప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరస్వామిని మంగళవారం ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప్: కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈమెకు దక్షిణ గోపురం వద్ద సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

తిరుపతిలో హాఫెల్ డిజైన్ స్టూడియో ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి: ఇంటీరియర్ సొల్యూషన్స్‌లో పేరుగాంచిన హాఫెల్ తిరుపతిలో కొత్త ఫ్రాంచైజ్ షోరూమ్‌ను ఏర్పాటు చేసింది. తిరుపతి లోని ఉప్పరపల్లి మెయిన్ రోడ్డు వద్ద సియున్, డబ్ల్యూ డీఏ డిజైన్ స్టూడియోలో హాఫెల్ షోరూమ్‌ను మంగళవారం హాఫెల్ హెచ్ఆర్, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ డైరెక్టర్ పద్మ గుప్తా, డబ్ల్యుడిఏ డిజైన్ స్టూడియో డైరెక్టర్లు వినోద్ అగర్వాల్, మహీమా అగర్వాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో తన కార్యకలాపాలను విస్తరించేందుకు తోడ్పడుతుందన్నారు. డబ్ల్యూ డీఏ డిజైన్ స్టూడియో భాగస్వామ్యం తో ఈ షోరూమ్ ఏర్పాటు చేశామన్నారు.ఇది హాఫెల్ యొక్క ప్రీమియం ఇంటీరియర్ సొల్యూషన్స్ యొక్క సమగ్ర శ్రేణిని అందిస్తుందన్నారు. హాఫెల్ పూర్తి ఇంటీరియర్ సొల్యూషన్స్ కోసం వన్ స్టాప్ గమ్యస్థానంగా రూపొందించబడిందన్నారు. కస్టమర్లు హాఫెల్ యొక్క పూర్తి స్థాయి వంటగది, వార్డ్రోబ్ హార్డ్‌వేర్, ఉపకర ణాలు, ఉపరితల పరిష్కారాలు, లైటింగ్ పరిష్కారాలు, డిజిటల్ తాళా లతో సహా వాస్తవిక, భవిష్యత్ , క్రియాత్మక సెట్టింగులలో ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. తిరుపతి యొక్క వేగవంతమైన పట్టణ అభివృద్ధి ఆధునిక, సమర్థవంతమైన అంతర్గత పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్‌కి హాఫెల్ షోరూమ్ అన్ని ఉపకరణాలు అందిస్తుందని చెప్పారు